
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



సూర్యాపేట

5 శుక్రవారం 12 జనవరి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.107	155	177
సూర్యాపేట	రూ.100	150	170
నల్లగొండ	రూ.109	158	180

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 ׀ కనిష్ఠం 17.4



సంక్రాంతి సందడి షురూ



మునగాలలోని ప్రజ్ఞా పాఠశాలలో ఏర్పాటు చేసిన భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు



- గురువారం పాఠశాలల్లో విద్యార్థుల పండుగ సంబరాలు
- గంగిరెద్దుల ఆటలు, ముగ్గుల పోటీలు, హరిదాసుల వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు
- స్కూళ్లకు సెలవులతో ఇంటిదారి పట్టిన విద్యార్థులు

సంక్రాంతి సంబురాలు అప్పుడే మొదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి పండుగ సెలవులు ప్రకటించడంతో అన్ని పాఠశాలల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో పల్లెటూరి వాతావరణం ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశారు. భోగి మంటలు, బాలికలకు ముగ్గుల పోటీలతో పాటు హరిదాసు వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పలుచోట్ల గంగిరెద్దుల విన్యాసాలను కూడా ప్రదర్శించారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో హాస్టల్ విద్యార్థులు ఇంటి ముఖం పట్టారు.. ఆడపడుచులు తల్లిగారిళ్లకు, పట్టణాల్లోని వారు స్వగ్రామాలకు వెళ్తుండటంతో హైవేపై రద్దీ పెరిగింది. బస్టాండ్లలో ప్రయాణికుల సందడి కనిపించింది.

అటు రద్దీ.. ఇటు అప్రమత్తత • 7లో

జాన్‌పహాడ్ ఉత్సవాలకు పటిష్ఠ భద్రత : ఎస్పీ



జాన్‌పహాడ్ దర్గాలో పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

పాలకవీడు, జనవరి 11 : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు చేస్తున్నట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఉర్సు సందర్భంగా ఏర్పాటు చేసే పార్కింగ్ స్థలాలను గురువారం పరిశీలించి, పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు నిర్వహిస్తామన్నారు. డీఎస్పీతో పాటు నలుగురు సీఐలు, 22 మంది ఎస్ఐలు, 450 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ భద్రతను కల్పిస్తామన్నారు. దుకాణాల వద్ద వాహనాలు నిలవకుండా చూడాలని, అనుమతులు లేకుండా జాతర ప్రాంతంలోకి ఎలాంటి వాహనాలను రానివ్వొద్దన్నారు. వాహనాల పార్కింగ్ కోసం 20 ఎకరాల్లో ఏర్పాట్లు చేశామన్నారు. ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా, డీఎస్పీ ప్రకాష్, సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ లింగయ్య, పోలీసు సిబ్బంది ఎస్పీ వెంట ఉన్నారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

సూర్యాపేటక్రైం, జనవరి 11 : సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారిపై రద్దీ దృష్ట్యా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పండుగకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు వెళ్లే వారితో రహదారులపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, జాతీయ రహదారి(65)పై ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అత్యవసర సమయంలో డయల్-100కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. ప్రధానంగా సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలోని రైతులు వ్యవసాయానికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఓబన్న జీవితం ఆదర్శనీయం: అదనపు కలెక్టర్

సూర్యాపేట(కలెక్టరేట్), జనవరి 11: సంచార జాతుల ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న జీవితం ఆదర్శనీయమని అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, ఏ.వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో వడ్డె ఓబన్న సైన్యాధ్యక్షుడిగా ఉన్నారని గుర్తు చేశారు. సంచార జాతుల అభివృద్ధికి ఓబన్న నిరంతరం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి మాధవరెడ్డి, డీడబ్ల్యూటీవో శంకర్, డీఈవో అశోక్, డీఎంహెచ్‌వో కోటాచలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్లు

ఆన్‌లైన్ నమోదును వేగవంతం చేయాలి

సూర్యాపేట(కలెక్టరేట్), జనవరి 11: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటరావు అన్నారు. గురువారం జిల్లాలోని 23మండలాలు, 5 మునిసిపాలిటీలకు సంబంధించి మొత్తం 3,62,203 దరఖాస్తులకు 3,48,515 దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు చేశామన్నారు.

బీఆర్‌ఎస్ నేతల తిరుగుబాటు

- సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లపై అవిశ్వాసం
- 32 కౌన్సిలర్ల సంతకాలతో కలెక్టర్‌కు తీర్మాన నోటీసు
- అందులో 15 మంది బీఆర్‌ఎస్ నేతలే
- మద్దతుగా నిలిచిన కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ

సూర్యాపేట మునిసిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. బీఆర్‌ఎస్ కౌన్సిలర్ల నుంచే తిరుగుబాటు మొదలైంది. వార్డుల్లో అభివృద్ధి పనులు జరగకపోవడం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన 30 మంది కౌన్సిలర్లలో 15 మంది అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేశారు. మిగిలిన 15 మంది ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న చర్చ సాగుతోంది. హైదరాబాద్ వేదికగా 32 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసు అందజేశారు. ఈ తీర్మానం నెగ్గాలంటే 25 మంది కౌన్సిలర్ల మద్దతు కావాల్సి ఉంటుంది.

• సూర్యాపేట టౌన్



అవిశ్వాస నోటీసుతో తాజా రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్‌ఎస్‌కి చెందిన మెజార్టీ కౌన్సిలర్లే అవిశ్వాస నోటీసులపై సంతకాలుచేశారు. ఇప్పటికే జిల్లాలో కోదాడ, నేరేడుచర్ల, హుజూర్‌నగర్ మునిసిపాలిటీల్లో అవిశ్వాసానికి తెరలేవగా తాజాగా సూర్యాపేటలోనూ అదేపరిస్థితి నెలకొంది. చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పదవులు ఆశించే వారు క్యాంపు రాజకీయాలు చేస్తున్నారు. చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వుగా ఉంది. మొత్తం 48 వార్డులకు 47వ వార్డు కౌన్సిలర్‌కు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఆమె ఆ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం 47 మంది ఉన్నారు. అయితే ప్రస్తుత మునిసిపల్ పాలకవర్గం 2020 జనవరి 27వ తేదీన ప్రమాణ స్వీకారం చేయగా పాలకవర్గానికి మరో ఏడాది కాల పరిమితి ఉంది.



కలెక్టర్ వెంకటరావుకు అవిశ్వాస తీర్మాన నోటీసును అందజేస్తున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు

27న అవిశ్వాసంపై ఓటింగ్?

మునిసిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌పై 32మంది కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మాన నోటీసుపై ఈ నెల 27వ తేదీన ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెంకటరావు గురువారం పాలకమండలికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఆ రోజు ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ అన్నపూర్ణపై ఓటింగ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్‌పై ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మునిసిపల్ కౌన్సిలర్లకు నోటీసులు కూడా కలెక్టర్ జారీ చేసినట్లు తెలిసింది. కాగా సరిగ్గా నాలుగేళ్ల కిందట ఇదే రోజు 2020 జనవరి 27న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లు ప్రమాణస్వీకారం చేశారు.

ఆశ్చర్యపరిచిన చైర్మన్ ఎంపిక

సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. ఇక్కడ బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన పలువురు ఆ పదవిని ఆశించారు. అయితే అప్పుడు మంత్రిగా ఉన్న జగదీష్‌రెడ్డి చైర్‌పర్సన్ విషయంలో తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. హేమాహేమీలను కాదని, ఎవరూ ఊహించని 9వ వార్డు నుంచి గెలిచిన పెరుమాళ్ల అన్నపూర్ణను చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారు.

జనరల్ స్థానంలో ఎస్సీ మహిళకు ఇవ్వడంపై చర్చ జరిగింది. రిజర్వేషన్ లేనప్పుడు జనరల్ మహిళకు ఇస్తారని అంతా భావించారు. చైర్‌పర్సన్ పదవి కోసమే పలువురు పోటీ చేశారు. ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉన్నారు. కేవలం మునిసిపల్ చైర్‌పర్సన్ పదవి కోసమే కౌన్సిలర్లుగా పోటీ చేసి విజయం కోసం రూ.లక్షలు ఖర్చు పెట్టుకున్నారు. అయితే జగదీష్‌రెడ్డి నిర్ణయంతో మానసిక సంఘర్షణను ఎదుర్కొన్నారు. ఎంపిక విషయానికి వచ్చేసరికి తమను పక్కన పెట్టడంపై మదనపడ్డారు. అన్నపూర్ణను చైర్‌పర్సన్‌గా ప్రకటించటంపై చివరివరకు కౌన్సిలర్లకు కూడా తెలియకుండా చాకచక్యంగా జగదీష్‌రెడ్డి వ్యవహరించారు. హైదరాబాద్ నుంచి బస్సులో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు నేరుగా మంత్రి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కౌన్సిలర్లతో చర్చలు జరిపి వారి అభిప్రాయాన్ని కూడా తీసుకున్నారు. అనంతరం వేగంగా పావులు కదిపారు. చైర్‌పర్సన్ పదవిని ఆశించిన అభ్యర్థులు, వారి భర్తలతో కూడా సమావేశం నిర్వహించి వారికి నచ్చజెప్పారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పదవికి ఆర్థికంగా ఉన్న వారు కాకుండా సామాన్య కుటుంబానికి చెందిన అన్నపూర్ణను ఎంపిక చేశారు. అందులోనూ జనరల్ మహిళ స్థానంలో ఎస్సీ మహిళకు కేటాయించారు. ఈ నిర్ణయాన్ని చివరి వరకు గోప్యంగానే ఉంచారు. సీల్డ్ కవర్‌లో పేరును ఉంచి ఎన్నికల అధికారికి అందజేశారు. ఇదిలా ఉండగా అన్నపూర్ణ 2014 మునిసిపల్ ఎన్నికల్లో 22వ వార్డు నుంచి పోటీ చేసి స్వల్పతేడాతో ఓడిపోయారు. 2020లో 9వ వార్డు నుంచి పోటీ చేసి 274 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనూహ్యంగా ఆమె పదవిని పొందారు.

సొంత పార్టీ నేతల ప్రోత్సాహంతోనే

ప్రస్తుతం బీఆర్‌ఎస్ నుంచి గెలుపొందిన పెరుమాళ్ల అన్నపూర్ణ చైర్‌పర్సన్‌గా, వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్ ఉన్నారు. 2020 జనవరి 27వ తేదీన ప్రమాణస్వీకారం చేసిన ప్రస్తుత పాలకవర్గానికి మరో ఏడాది వరకు కాలపరిమితి ఉంది. వీరిని పదవి నుంచి తొలగించేందుకు బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లే పావులు కదుపుతున్నారు. హైదరాబాద్ వేదికగా క్యాంప్ రాజకీయాలకు తెరలేపారు. పలువురి చేరికతో బీఆర్‌ఎస్‌కు ప్రస్తుతం 30మంది కౌన్సిలర్లు ఉండగా, అందులో 15మంది కలెక్టర్‌కు అందజేసిన అవిశ్వాస నోటీసులో సంతకాలు చేశారు. మొన్నటివరకు బీఆర్‌ఎస్ అధికారంలో ఉండటంతో అసమ్మతి నేతలు గళం వినిపించడానికి ముందుకు రాలేదు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో మౌనంగా ఉన్న అసమ్మతి కౌన్సిలర్లు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. అయితే అవిశ్వాసానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వడం గమనార్హం. బీఆర్‌ఎస్‌లోని అసమ్మతి నేత చైర్‌పర్సన్ పదవిని ఆశిస్తుండగా, వైస్‌చైర్మన్ పదవిని కాంగ్రెస్‌కు ఇచ్చేలా ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మునిసిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు 30 మంది, కాంగ్రెస్ పార్టీకి తొమ్మిది, బీజేపీకి నలుగురు, బీఎస్పీకి నలుగురు కౌన్సిలర్లు ఉన్నారు. 47వ వార్డుకు చెందిన కుమ్మరికుంట్ల దేవికకు కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ నర్సు ఉద్యోగం రావడంతో ఆమె తన పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ పదవి ఖాళీ ఉంది. ఎక్స్‌అఫీషియో మెంబర్‌గా ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఇక్కడే ఓటు ఉండటంతో మొత్తం 48 ఓట్లు అయ్యాయి. అవిశ్వాసం నెగ్గాలంటే 25 ఓట్లు తప్పనిసరి కావాల్సి ఉంటుంది.

అవిశ్వాసానికి 32మంది కౌన్సిలర్ల సంతకాలు

సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లపై అవిశ్వాసానికి 32మంది కౌన్సిలర్లు మద్దతుగా సంతకాలు చేశారు. ఇందులో బీఆర్‌ఎస్ నుంచి 15మంది ఉండగా కాంగ్రెస్ 9 మంది బీఎస్పీ నలుగురు, బీజేపీ నుంచి నలుగురు కౌన్సిలర్లు ఉన్నారు. అవిశ్వాసానికి 48 వార్డులకు 50శాతం కన్నా ఎక్కువ మద్దతు అవసరం కాగా, 32మంది కౌన్సిలర్లు మద్దతుగా సంతకాలు చేశారు.

మిషన్ భగీరథ నీళ్లు రాక
తలెత్తుకోలేక పోతున్నాం

జడ్పీ చైర్‌పర్సన్ ముందు వాపోయిన ప్రజాప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దీపిక

సూర్యాపేట సిటీ, జనవరి 11 : గ్రామాల్లో ఒక్క ఇంటికీ మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు, ఇంటి నుంచి బయటకు వస్తే ప్రజల ముందు తలఎత్తుకొని తిరగలేకపోతున్నాం, అధికారులు చేస్తున్న తప్పులకు ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామంటూ పలువురు జడ్పీటీసీలు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం జడ్పీ కార్యాలయంలో పలు స్థాయీ సంఘాల సమావేశాలు చైర్‌పర్సన్ గుజ్జ దీపిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు ఆమె ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ, నేరేడుచర్ల, నూతన్‌కల్ జడ్పీటీసీ సభ్యులు మండలపు కృష్ణకుమారి, రాపోలు నర్సయ్య, కందాళ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ భగీరథ పైపులు ధ్వంసమై రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయడంలో అధికారులు, అలసత్వం వహిస్తున్నారన్నారు. గ్రామాలకు నీళ్లు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా గ్రామాలను కలిపే బీటీ లింకు రోడ్ల పనులన్నీ ఆగిపోయాయని, గత ప్రభుత్వంలో మొదలు పెట్టిన పనులను పూర్తి చేయాలని కోరారు. నిధుల కొరతతో మన ఊరు - మన బడి అభివృద్ధి పనులు నిలిచాయని అధికారులు తెలిపారు.

గైర్హాజరు అధికారులకు నోటీసులు: జడ్పీ చైర్‌పర్సన్

జడ్పీస్థాయీ కమిటీల సమావేశాలకు హాజరు కాని ఉన్నతాధికారులకు నోటీసులు ఇవ్వాలని చైర్‌పర్సన్ గుజ్జ దీపిక జడ్పీ సీఈవో సురేష్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. కొన్నిశాఖల ఉన్నతాధికారులు సమావేశాలకు హాజరుకాకుండా శాఖలోని కిందిస్థాయి సిబ్బందిని పంపుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా పంపుతున్న శాఖల అధికారుల వివరాలను నోట్ చేసుకుంటున్నామని తెలిపారు. ఆరు తడి పంటలు సాగు చేసి ఎస్సారెస్పీ ద్వారా అందిస్తున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

పార్లమెంట్ ఎన్నికలకు హిందుత్వ ఎజెండా

- పట్టభద్రుల ఎన్నికకు ఓటర్ నమోదుపై నజర్
- నల్లగొండ పార్లమెంట్ స్థానంలో పోటీకి పలువురు నేతల ఆసక్తి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి

నల్లగొండ, జనవరి 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రానున్న పార్లమెంటు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు హిందుత్వ ఎజెండాతోనే పార్టీ కార్యక్రమాలు ఉండాలని, ఆ దిశగా ఓటర్లను ఆకర్షించాలని బీజేపీ రాష్ట్రకమిటీ నిర్ణయించింది. ఆసక్తిగల నేతలు విస్తృతంగా కార్యక్రమాల భారాన్ని మోసి టికెట్లు సాధించుకోవాలని, తద్వారా పార్టీని, వారి రాజకీయ భవిష్యత్‌ను సుస్థిరం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా కీలక నేతలకు సూచించింది. ఈ నేపథ్యంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో కీలక నేతలతో సమావేశమయ్యారు.


నల్లగొండ పార్లమెంటు పరిధిలోని రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, జిల్లా ఆఫీస్ బేరర్స్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జులు, తదితర కీలక నేతలు సుమారు 70 మందితో బీజేపీ కార్యాలయంలో గురువారం సుదీర్ఘ సమావేశం జరిగింది. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసేందుకు ఏడు నుంచి ఎనిమిది మంది సిద్ధమని ప్రకటించారు. ఫిబ్రవరి మొదటివారంలో పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని, ఏప్రిల్ చివరకు పోలింగ్ పూర్తవుతుందని, ఆ మేరకు నాయకత్వం ప్రజల్లోకి వెళ్లాలని, అధిష్ఠానం నిత్యం కార్యక్రమాలు ఇస్తూ వెళ్తుందని, ఆసక్తిగల నేతలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రామజన్మభూమిపై ఆశలు

రామజన్మభూమి అయోధ్యలో ఈ నెల 22న రామాలయం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పెద్దసంఖ్యలో కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటర్ల మనసులో బీజేపీ స్థానాన్ని సుస్థిరం చేయాలని ఆ పార్టీ యోచిస్తోంది. 22న రామాలయం ప్రారంభం నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని అన్ని ప్రధాన పట్టణాల కూడళ్లలో భారీ ఎల్ఈడీ స్ర్కీన్లు ఏర్పాటుచేసి ప్రసారం చేసి రామాలయ నిర్మాణం బీజేపీ సాధించిన విజయంగా చూపించాలని చూస్తోంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకులే నిర్వహించాలని, అనుసంధానంగా అదే రోజు అన్ని దేవాలయాలను స్వచ్ఛ ఆలయ్ పేరుతో పరిశుభ్రం చేసి పూజలు చేయించాలని, గ్రామగ్రామాన దీన్ని నిర్వహించాలని అధిష్ఠానం ఆదేశించారు. అదే రోజు దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని, పూజలు నిర్వహించాలని, పట్టణాల్లో ప్రధాన కూడళ్లలో 5వేల దీపాలతో శోభాయాత్ర నిర్వహించాలని మార్గనిర్దేశం చేసింది. అయోధ్యకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రైళ్లను నడుపుతోంది. వాటిలో వెళ్లాలనుకునే వారి నుంచి ఒక్కరికి రూ.2వేల చొప్పున వసూలు చేసి 75శాతం మంది తటస్థులు, 25శాతం బీజేపీ నేతలు ఉండేలా చూడాలని పార్టీ స్థానిక నేతలను ఆదేశించింది.

పోటీదారుల సమాచారం సేకరణ

వచ్చే ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మన్నెం రంజిత్‌యాదవ్, నాగం వర్షిత్‌రెడ్డి, నూకల నర్సింహారెడ్డి, జితేందర్‌గుప్తా, బండారు ప్రసాద్, లాలునాయక్‌లతోపాటు మరికొందరు ముందుకువచ్చారు. అదేవిధంగా నల్లగొండలో ప్రముఖ వైద్యుడు మాత్యనాయక్ సైతం బీజేపీ ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు సమాచారం. పార్టీ పెద్దలు ఆయనతో సంప్రదింపులు చేసినట్టు తెలిసింది.





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

ఘనంగా లక్షపుష్పార్చన

నార్కట్‌పల్లి, జనవరి 11: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో అమావాస్య తిథిని పురస్కరించుకుని గురువారం రాత్రి లక్షపుష్పార్చన వేడుకను ఘనంగా నిర్వహించారు. స్వామిని దర్శించుకుని గుట్టపై నిద్ర చేసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తొలత పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ప్రధానాలయం నుంచి మంటపం వరకు భక్తుల శివన్నామస్మరణల మధ్య పల్లకిసేవతో తీసుకువచ్చారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సహార్చకులు సురేశ్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ వేదపండితుల మంత్రోచ్ఛారణలు, సన్నాయి వాయిద్యాల మధ్య స్వామి వారి లక్ష పుష్పార్చన వేడుకను ఆద్యంతం కన్నుల పండువగా నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల చెంత పూజలందుకున్న పుష్పాలను పవిత్రంగా భావించిన భక్తులు వాటిని తీసుకునేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో సిరికొండ నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


లక్షపుష్పార్చన వేడుక

తండ్రిని చంపిన కుమారుడికి జీవితఖైదు

సూర్యాపేటలీగల్, జనవరి 11: తండ్రిని చంపిన కుమారుడికి జీవితఖైదు విధిస్తూ సూర్యాపేట ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని జమ్లాకుంట తండాకు చెందిన నూనావత్ స్వామి తన భార్యతో వివాహేతర సంబంధం ఉందని అనుమానంతో 2020 మార్చి 28వ తేదీన మధ్యాహ్న సమయంలో నిద్రిస్తున్న తండ్రి నూనావత్ బిక్యా(70)ను మంచం పట్టెతో తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన బిక్యాను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. బిక్యా మరో కుమారుడు నూనావత్ పాండు ఫిర్యాదు మేరకు పెన్‌పహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి సూర్యాపేట సీఐ విఠల్ రెడ్డి, ఎస్‌ఐ. రంజిత్‌రెడ్డి అభియోగ పత్రం దాఖలు చేశారు. 10 మంది సాక్షులను విచారించిన కోర్టు నిందితుడు నునావత్ స్వామికి జీవితఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. గతంలో నిందితుడు స్వామికి భార్యను హత్యచేసిన కేసులో జీవితఖైదు విధించారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి లింగయ్య వాదించారు.

సీఎం పీఆర్‌వోగా శ్రీధర్ నియామకం

ఆలేరు రూరల్, జనవరి 11: యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకకు చెందిన మామిడాల శ్రీధర్‌ను సీఎం పీఆర్‌వోగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని కొలనుపాకకు చెందిన శ్రీధర్ గతంలో ఆయన రేవంత్‌రెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. కాంగ్రెస్ విజయం సాధించి రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో శ్రీధర్‌ను తన పీఆర్‌వోగా నియమించుకున్నారు. తమ గ్రామానికి చెందిన శ్రీధర్ సీఎం పీఆర్‌వోగా నియామకం కావడం పట్ల కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు హర్షం ప్రకటించారు.


శ్రీధర్

నాగార్జునసాగర్‌లో కరోనా కలకలం

● *22 మందికి నిర్ధారణ పరీక్షలు.. ఒకరికి పాజిటివ్*

నాగార్జునసాగర్, జనవరి 11: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో రెండేళ్ల తర్వాత కరోనా కలకలం సృష్టించింది. గురువారం స్థానిక కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రిలో 22మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఓ మహిళకు పాజిటివ్‌గా నమోదైనట్లు ఆసుపత్రి సీఎంవో డాక్టర్ భానుప్రసాద్‌నాయక్ తెలిపారు. ఆమెకు కరోనా కిట్ అందజేసి హోం క్వారంటైన్‌లో ఉండాలని సూచించినట్లు చెప్పారు. వాతావరణంలో ఏర్పడిన మార్పుల ఫలితంగా జలుబు, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నవారి సంఖ్య గత వారం రోజులుగా పెరిగింది. దీనికితోడు ఇతర ప్రాంతాల నుంచి సాగర్‌కు పర్యాటకుల సంఖ్య పెరగడంతో కరోనా లక్షణాలున్నవారు స్వచ్ఛందంగా పరీక్ష చేయించుకోగా మళ్లీ కరోనా కలకలం రేపింది.



ఇటు రద్దీ.. అటు అప్రమత్తత

● సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్తున్న ప్రజలు
● సమాచారం ఇవ్వాలని పోలీసుల సూచన

చౌటుప్పల్ టౌన్, జనవరి 11: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నంబరు జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం నుంచి వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్‌లోని ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలు సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో పట్టణంలోని జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. జాతీయ రహదారిపై ఉన్న జంక్షన్ల వద్ద పాదచారులతో పాటు ద్విచక్రవాహనదారులు రోడ్డు దాటేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జంక్షన్ల వద్ద వాహనాలను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులను అదనంగా నియమించారు.


ఇంటికి పయనం


నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి బస్టాండ్ వద్ద బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

సొంతూళ్లకు విద్యార్థులు

సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ప్రభుత్వ బాలికల గురుకుల విద్యాలయం, కస్తూర్బా విద్యాలయం, మోడల్ స్కూల్ తదితర విద్యా సంస్థలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సొంతూళ్లకు పయనమయ్యారు. ఈ నెల 12నుంచి 17 వరకు సెలవులు ఉండగా, 18న విద్యాలయాలు పునఃప్రారంభం కానున్నాయి. జాతీయ రహదారిపై వెలుతున్న బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసి ఉండడంతో విద్యార్థులు గంటల తరబడి వేచి ఉన్నారు. ప్రైవేట్ వాహనదారులు చార్జీలు పెంచి ప్రయాణికులను నిలువు దోపిడీ చేశారు.


భువనగిరిలో సీటు కోసం కుస్తీ

ఉప్పల్‌లో తాత్కాలికంగా బస్టాప్‌ల మార్పు

భువనగిరి టౌన్: సంక్రాంతి రద్దీని పురస్కరించుకొని హైదరాబాద్ ఉప్పల్ వద్ద బస్‌స్టాప్‌లను తాత్కాలికంగా మార్చినట్లు ఆర్టీసీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పల్ నుంచి యాదగిరిగుట్ట, తొర్రూరు వైపు వెళ్లే బస్సులు ఉప్పల్‌లోని ప్రస్తుత బస్‌స్టాప్‌లో బదులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాప్‌లో ఆగుతాయని తెలిపారు. ఈ మార్గాల్లో ఉప్పల్ వరకు ప్రయాణించే బస్సులు కూడా అక్కడి నుంచి తిరుగు ప్రయాణం ఉంటుందని పేర్కొన్నారు. వరంగల్ వైపు వెళ్లే బస్సులు మాత్రం ప్రస్తుతం బస్టాప్‌లోనే ఆగుతాయని తెలిపారు. పండుగ రద్దీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో బస్టాప్‌ల మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. మారిన బస్టాప్‌లతో ప్రయాణికులు అయోమయానికి గురి కావొద్దని సూచించారు.


చౌటుప్పల్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు


భువనగిరిలో బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు


భువనగిరిలో పాఠశాల నుంచి ఇళ్లకు బయలుదేరిన విద్యార్థులు

ఇంట్లో నగలు, నగదు దాచి ఊర్లకు వెళ్లొద్దు

చిట్యాల రూరల్: సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని నార్కట్‌పల్లి సీఐ టి. మహేష్ సూచించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులో గురువారం చిట్యాల ఎస్ఐ ఇరుగు రవితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. బీరువా తాళాలను ఇంట్లో పెట్టకుండా తీసుకెళ్లాలని సూచించారు. బంగారం, నగలు, నగదును ఇంట్లోని బీరువాల్లో ఉంచి ఊర్లకు వెళ్లొద్దని బ్యాంకు లాకర్లలో దాచుకోవాలని, లేనిపక్షంలో తమ వెంట తీసుకెళ్తే జాగ్రత్తగా ఉంటాయన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. ఇంటి చిరునామా, ఫోన్ నెంబరు చెబితే ఆ ఇళ్లపై నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. ఇంట్లో లైట్లు వేసి ఉంచాలని, టైమర్‌తో కూడిన లైట్లను ఏర్పాటు చేసుకోవాలని సెక్యూరిటీ అలారమ్‌లు, హోం సెక్యూరిటీ సిస్టంలు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయని వాటిని ఏర్పాటు చేసుకుంటే రక్షణగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

ప్రజలకు పోలీసుల సూచనలు


భువనగిరిలో ఆటో ద్వారా ప్రచారం చేస్తున్న పట్టణ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కృష్ణ

భువనగిరి టౌన్: పండుగల కోసం ఊర్లకు వెళ్లే వారి కోసం పోలీసులు పలు సూచనలు చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండానే ఊర్లకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. దొంగలు సంబంధిత ఇళ్లను టార్గెట్ చేసే ప్రమాదం ఉంటుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో దొంగతనాల నివారణకు, చోరీ జరిగితే నష్ట శాతాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఆటోలు, తదితర వాహనాలకు మైక్‌లు బిగించి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో హెచ్చరికల పోస్టులను పెడుతున్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు బిగించుకుంటే మరింత మంచిదని భువనగిరి పట్టణ పోలీసులు సూచిస్తున్నారు.

- ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేవారు విలువైన వస్తువులు, నగదు ఇంట్లో పెట్టవద్దు. బ్యాంక్ లాకర్, లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవాలి.
- ఇంటి ముందు ద్వారానికి సెంట్రల్ లాక్ వేసి వెలుపలి నుంచి గడియ పెట్టవద్దు.
- ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు తాళం కనిపించకుండా డోర్ కర్టన్ వేయాలి.
- ఇంట్లో మనుషులు ఉన్నారని తలపించేలా ఇంటి ముందు, తలుపు ముందు చెప్పులు ఉంచాలి. ముందు గదిలో లైట్ వేసి ఉంచాలి.
- తాము ఊరికి వెళ్లే ముందే పేపర్ బాయ్, పాలు పోసే వాళ్లను కొరియర్, డెలివరీ బాయ్స్, కేబుల్ ఆపరేటర్లు, నీటి క్యాన్ల పంపిణీ దారులను అప్రమత్తం చేసి ఇంటికి రావద్దని చెప్పాలి.
- ఊరికి వెళ్లే ముందు తప్పనిసరిగా తమ నమ్మకస్తులకు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- వాకిలి ఊడ్చే, ముగ్గులు వేసే, సమయంలో మెడలో బంగారు ఆభరణాలు ధరించవద్దు.
- అపరిచితులను ఇంట్లోకి రానివ్వొద్దు. వచ్చిన వ్యక్తులను గుర్తించగలిగితేనే డోరు తీయాలి. వీలైతే ఫోన్ ద్వారానే మాట్లాడి వెనక్కి పంపించాలి.
- తాము వెళ్లిన ఊరు కార్యక్రమాల ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకూడదు.
- అనుమానాస్పద వ్యక్తులపై 100 టోల్ ఫ్రీ నెంబర్, పోలీస్ కంట్రోల్ రూం 8712662666, వాట్సాప్ నెంబర్ 8712662111కు డయల్ చేయాలి.

ముందు జాగ్రత్తలతో దొంగతనాలు అరికట్టొచ్చు



పండుగలు, ఇతర కార్యక్రమాల కోసం ఊర్లకు వెళ్లే వారు ముందు జాగ్రత్తలు తీసుకుంటే దొంగతనాలను నివారించవచ్చు. ఊరికి వెళ్తున్నట్లు సన్నిహితులకు మినహా ఎవరికీ చెప్పొద్దు. ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు బంగారం, తదితర విలువైన ఆభరణాలు ఉంచకూడదు. అధిక రోజులు ఊర్లలో ఉండాల్సి వస్తే తప్పనిసరిగా పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి. సీసీ కెమెరాలు బిగించుకున్నవారు తమ సెల్‌ఫోన్లను తరుచుగా పరిశీలించుకోవాలి.

● ఎస్. సుధీర్‌కృష్ణ, భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్.

యాదగిరిక్షేత్రంలో శాస్త్రోక్తంగా నీరాటోత్సవాలు

ఆలయ తిరువీధుల్లో స్వామివారి సేవ

యాదగిరిగుట్ట, జనవరి 11: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో గురువారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆండాళ్ అమ్మవారి నీరాటోత్సవాలు, స్వామికి నిత్య పూజలు ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా కొనసాగాయి. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన అర్చకులు పంచామృతాలతో స్వయంభువులను అభిషేకించి తులసీదళాలతో అర్చించారు. ప్రధానాలయ ఉత్తర దిశలోని మొదటి ప్రాకార మండపంలో ఆండాళ్ అమ్మవారిని ఆరాధిస్తూ తిరుప్పావై పాశుర పఠనం చేశారు. హోమం, నిత్య తిరుకల్యాణోత్సవాలను నిర్వహించిన అర్చకులు ఆండాళ్ అమ్మవారిని పెళ్లి కూతురుగా, లక్ష్మీనృసింహుడిని రంగనాథుడిగా అలంకరించి తిరువీధి సేవోత్సవం నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవిని పెళ్లికూతురుగా అలంకరించి శ్రీరంగనాథుడిని చేరుకునే ఘట్టాలను యాదగిరిక్షేత్రంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తారు. గోదా కల్యాణోత్సవంతో నీరాటోత్సవాలు పరిసమాప్తమవుతాయి. ధనుర్మాస సపర్యాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ రాత్రి 7గంటలకు గోదా కల్యాణం, 15న మధ్యాహ్నం ఒడి బియ్యం సమర్పణ ఘట్టాలు కొనసాగనున్నాయి.


లక్ష్మీనృసింహుల తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


సేవలను తిరువీధుల్లో ఊరేగిస్తున్న అర్చకులు

మార్చి 11 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

ఏక శిఖరవాసుడు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు మార్చి 11న ఉదయం స్వస్తి పుణ్యాహవాచనం, విశ్వక్సేన పూజలతో సంప్రదాయరీతిలో శ్రీకారం చుట్టనున్నారు. మార్చి 12న ధ్వజారోహణం, 17న స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం, 18న బ్రహ్మోత్సవ తిరుకల్యాణోత్సవం, 19న దివ్య విమాన రథోత్సవం, 20న చక్రతీర్థం, మహాపూర్ణాహుతి, 21న అష్టోత్తర శతఘటాభిషేక పూజలతో వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

చికిత్సపొందుతూ బాలుడు మృతి

ఆత్మకూరు(ఎం) జనవరి 11: చికిత్సపొందుతూ బాలుడు మృతిచెందాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో జరిగింది. ఎస్.ఐ డి. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వినయ్, సరస్వతీ దంపతులు తమ ముగ్గురు పిల్లలతో కలిసి మండలంలోని కొరటికల్ గ్రామ శివారులోని ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు రెండు నెలల క్రితం వచ్చారు. వారి చిన్న కుమారుడు వికాంత్(4) గత శనివారం ఆడుకుంటూ కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. గురువారం వికాంత్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యకు కారకుల రిమాండ్


కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ సత్యనారాయణ

మాడ్గులపల్లి, జనవరి 11: వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన వారిని పోలీసులు అదుపులోకి రిమాండ్‌కు పంపారు. మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం గ్రామానికి చెందిన సాధినేని గోవిందరావు(32)కు మిర్యాలగూడలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన శ్రీవిద్యతో 2022లో వివాహం జరిగింది. అప్పటి నుంచి గోవిందరావు అత్తగారింటి వద్ద ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, అత్త మామలు, బామ్మర్దితో తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో 2023 డిసెంబరు 28న పెద్దదేవులపల్లి గ్రామ శివారులోని పొలంలో పనిచేస్తుండగా భార్య శ్రీవిద్య, మామ యలమంద, అత్త లలిత, బామ్మర్ది వీరకృష్ణలు గోవింద రావుతో గొడవపడి కర్రలతో దాడి చేసి దూషించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన గోవిందరావు అక్కడే ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. బాధితుడిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొం దుతూ మృతిచెందాడు. గోవిందరావు అన్న సాధినేని సైదారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. చల్లా యల మంద, చల్లా అనిత, చల్లా వీరకృష్ణ, సాధినేని శ్రీవిద్యలను మిర్యాలగూడలోని ఇందిరమ్మకాలనీలో అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం మిర్యాలగూడ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

● యాదాద్రిభువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు


చర్లగూడెం రిజర్వాయర్ కట్ట పనులు పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

మర్రిగూడ, జనవరి 11: చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురైన బాధిత భూ నిర్వాసితులకు మల్లన్నసాగర్ తరహాలోనే నష్టపరిహారం చెల్లించి రిజర్వాయర్ పనులు ప్రారంభించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ. శ్యాంసుందర్‌రావు డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని చర్లగూడెం ప్రాజెక్టు కట్ట పనులను గురువారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, అసమర్థతతో రిజర్వాయర్ పనులు తొమ్మిది సంవత్సరాలైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. 2015లో చర్లగూడెం శంకుస్థాపన సందర్భంగా రెండు సంవత్సరాల్లోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రాజెక్టు కింద ఉన్న రెండు లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీ పూర్తిగా విఫలమైందన్నారు. అదేవిధంగా శంకుస్థాపన సందర్భంగా చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురైన భూనిర్వాసితులకు ముంపు గ్రామాల బాధిత నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, నష్ట భూపరిహారం, పునరావసం కల్పిస్తానని చెప్పినా నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకేపల్లి, వెంకేపల్లి తండాల్లోని కొంతమంది అర్హులైన బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం అందివ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి అధికారం చేతులో పెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం మల్లన్నసాగర్ తరహాలోనే త్వరగా నష్టపరిహారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఈ ప్రాజెక్టును పరిశీలించి భూ నిర్వాసితులకు పరిహారం అందేవిధంగా చూసి త్వరగా పనులు పూర్తి అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. అంతకు ముందు రిజర్వాయర్‌లో భూములు, ఇళ్లు కోల్పోయిన బాధితుల సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివన్నగూడ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డి, బీజేపీ నాయకులు దాసరి మల్లేష్, కర్నాటి ధనుంజయ్‌రెడ్డి, పిట్టల అశోక్, పిట్టల శ్రీనివాస్, యాస అమరేందర్‌రెడ్డి, రాజేందర్‌నాయక్, రాజు, పరమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో నాలుగు గేదెలు మృతి

అర్వపల్లి, జనవరి 11: విద్యుదాఘాతంతో నాలుగు గేదెలు మృతిచెందాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన మేడిపల్లి చిన్ననర్సయ్య, శీలం నగేష్, తాడూరి మల్లయ్య, గడ్డ అచ్చాలుకు చెందిన పాడి గేదెలు మూసీ పరివాహక ప్రాంతంలో వ్యవసాయ పొలంలో మేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి నాలుగు అక్కడికక్కడే మృతిచెందాయి. గేదెల విలువ సుమారు రూ.2లక్షల ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

మోటకొండూరు, జనవరి 11: గ్రామాలను పరిశుభ్రం చేసే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 29న హైదరాబాద్ నిర్వహించే పోరుగర్జన కరపత్రాన్ని యాదాద్రిభువనగిరి జిల్లా మోటకొండూరు మండలకేంద్రంలో పారిశుధ్య కార్మికులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సంవత్సరాలుగా గ్రామాల్లోని రోడ్లను ఊడ్చి, వ్యర్థాలను ఎత్తిపోసి చాలీచాలని జీతాలతో బతుకుతున్నారన్నారు. అన్ని ఉద్యోగాలకు ఇతర కులాల వారు పోటీ పడతారు కానీ, గ్రామాలను శుభ్రం చేసే వద్ద దళితులు మాత్రమే ఉంటారని తెలిపారు. కారోనా కష్టకాలంలో తమ ప్రాణలు సైతం లెక్కచేయకుండా డాక్టర్లు, వైద్యసిబ్బందితో సమానంగా పారిశుధ్య కార్మికులు సేవాలు అందించాని గుర్తుచేశారు. ఫిబ్రవరి 29న హైదరాబాద్‌లో నిర్వహించే పోరుగర్జన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొల్లూరి మొగులయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రమ్మ, ఎల్లమ్మ, యాదమ్మ, అరుణ, లలిత, వీరమ్మ, ఉపేంద్ర, బుగ్గ శ్రీశైలం, బోగారం వీరస్వామి, వంగపల్లి దయాకర్, బోగారం భిక్షపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

మద్యం మత్తులో బావిలోకి జారిపడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 11: మద్యం మత్తులో సెల్‌ఫోన్ కోసం వెతుకులాడుతూ సమీపంలోని ఊటబావిలోపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని జప్తీరప్పగూడెం గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుంటిగొర్ల రమేష్(40) గ్రామశివారులోని ఓ పడావుపడ్డ ఊటబావి ఒడ్డున కూర్చొని మద్యం సేవిస్తున్నాడు. ఇదే సమయంలో ఫోన్‌కాల్ రావడంతో మాట్లాడి పక్కనే పెట్టుకున్న సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో వెతుకులాడే క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బావిలోకి జారి పడి మృత్యువాతపడ్డాడు. బావి పక్కనుంచి వ్యవసాయ పొలాల వద్దకు వెళ్తున్న కొందరు రైతులకు బావినీటిలో తేలాడుతున్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రూరల్ సీఐ సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడు గ్రామానికి చెందిన రమేష్‌గా గుర్తించారు. మృతదేహాన్ని స్థానికుల సహాయంలో బావిలో నుంచి బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. రమేష్‌కు భార్య, ఆరేళ్ల కుమార్తె ఉన్నారు. భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

ప్రయాణికుడిపై అద్దెబస్సు డ్రైవర్ దాడి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 11: బస్సు ఎక్కేందుకు యత్నించిన ఓ ప్రయాణికుడిపై అద్దెబస్సు డ్రైవర్ దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి టీఎస్05వీఏ 5193నెంబరుగల ఆర్టీసీ అద్దెబస్సు నల్లగొండకు బయలు దేరింది. పగిళ్ల వెంకన్న అనే వ్యక్తి తన స్వస్థలమైన నల్లగొండకు చేరుకునేందుకు పల్లెవెలుగు బస్సు ఎక్కి డ్రైవర్ వెనుక క్యాబిన్‌లో నిలుచునేందుకు ప్రయత్నించగా బస్సు డ్రైవర్ ఎస్‌కె. రజాక్ వాగ్వాదానికి దిగాడు. దీంతో ప్రయాణికుడు వెంకన్నతో బస్సు డ్రైవర్ ఘర్షణపడి కర్రతో దాడిచేశాడు దీంతో ప్రయాణికుడు వెంకన్న ముఖం భాగంలో గాయాలయ్యాయి. బాధిత ప్రయాణికుడు ఆర్టీసీ డీఎం తోపాటు స్థానిక టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ నర్సింహారావు తెలిపారు.

తాటిచెట్టుపైనుంచి జారిపడి గీతకార్మికుడికి గాయాలు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 11: తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గీతకార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో గురువారం జరిగింది. రూరల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నర్సింగుల సోమయ్య ఉదయం తాటిచెట్టు ఎక్కేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. దీంతో సోమయ్య తలభాగంలో గాయాలయ్యాయి.

దవడ ఎములకలు విరిగిపోగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స నిర్వహిస్తున్నారు. గీతకార్మికుడి ఆరోగ్యపరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

శ్రీనివాసపురంలో యువతి అదృశ్యం

హుజూర్‌నగర్, జనవరి 11: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురంలో యువతి అదృశ్యమైంది. ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోసుల లింగయ్య చిన్నకుమార్తె మహాలక్ష్మి(22) ఈ నెల 10వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబసభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి మహాలక్ష్మి ఇంట్లో కనిపించకపోవడంతో బంధువుల ఇళ్లలో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మహాలక్ష్మి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

గరిడేపల్లి, జనవరి 11: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కీతవారి గూడెంలో నిల్వ ఉంచిన 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పి. వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణమూర్తి ఇంట్లో పీడీఎస్ బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు ఆ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఇంట్లో ఉన్న 14 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముత్యాల కిష్టమూర్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది శ్రీకాంత్, జుబేర్‌పాషా పాల్గొన్నారు.

మోటర్లు ధ్వంసం చేసిన 11మందిపై కేసు

మఠంపల్లి, జనవరి 11: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామంలోని పొలంలో ఉన్న మోటర్లను ధ్వంసం చేసిన 11మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ సీహెచ్. బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెదవీడు రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 540లో అమరేశ్వరి సిమెంట్ పరిశ్రమ సమీపంలో రామచంద్రాపురంతండా సర్పంచ్ రూపావత్ కృష్ణనాయక్‌కు చెందిన మూడు ఎకరాల్లో వరి పొలం సాగు చేస్తున్నాడు. పెదవీడు గ్రామానికి చెందిన సయ్యద్ కరీంతో పాటు అతని అనుచరులు మరో 10మంది పొలంలో ప్రవేశించి రెండు వ్యవసాయ మోటర్లు, పైపులను ధ్వంసం చేశారు. సర్పంచ్ కృష్ణనాయక్ తల్లి భూరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సంక్రాంతి సందడి


జిల్లా వ్యాప్తంగా గురువారం పలు పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. విద్యార్థినులను ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటల వేశారు. విద్యార్థులకు భోగి పండ్లు పోశారు. శుక్రవారం నుంచి పాఠశాలలకు సెలవులు కావడంతో సంక్రాంతి సంబురాలను ఆహ్లాదకర వాతావరణంలో ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్రాంతి ప్రాధాన్యం, సంస్కృతి, సంప్రదాయాలను ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమాల్లో పాఠశాలల హెచ్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

● (ఆంధ్రజ్యోతి -న్యూస్‌నెట్‌ వర్క్‌)


అర్వపల్లిలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు


హుజూర్‌నగర్‌లో సంబురాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


మునగాల ప్రజ్ఞా స్కూల్‌లో సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


మద్దిరాలలో సబ్జెక్ట్‌ రూపంలో వేసిన ముగ్గు


తిరుమలగిరి మండలం జలాల్‌పురం ఉన్నత పాఠశాలలో బహుమతులు అందుకున్న విద్యార్థులు


సూర్యాపేటలోని శాస్త్ర పాఠశాలలో విద్యార్థులకు భోగి పండ్లు పోస్తున్న ఉపాధ్యాయునులు


మునగాల ప్రజ్ఞా స్కూల్‌లో విద్యార్థులకు భోగి పండ్లు పోస్తున్న ఉపాధ్యాయురాలు

టాలెంట్‌ టెస్టులో సిటీ టాలెంట్‌ స్కూల్‌ విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబర్చిన సిటీ టాలెంట్‌ పాఠశాల విద్యార్థులు

సూర్యాపేటఅర్బన్‌, జనవరి 11: డాక్టర్‌ ఏఎస్‌రావు టాలెంట్‌ టెస్టులో పట్టణంలోని సిటీ టాలెంట్‌ స్కూల్‌ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ఆ పాఠశాల కరస్పాండెంట్‌ ఆర్‌.ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్‌ స్కూల్‌ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఏడు గురు పదో తరగతి విద్యార్థులు ఒకటో లెవల్‌లో ప్రతిభ కనబర్చి రెండో లెవల్‌కు అర్హత సాధించారన్నారు. కె.హరిణి, ఆర్‌. సాత్విక్‌సాయి, ఆర్‌. రోహణ్‌రెడ్డి, ఎం.అనురూప్‌రెడ్డి, వై.సాయికార్తీక్‌, ఎ.సాయిప్రదీప్‌, ఎ.ఆకాష్‌, జి.శ్రీజ, ఎస్‌.సాయి సృజన, ప్రజ్ఞారెడ్డి, సాయి గోకుల్‌, నందకిశోర్‌, ప్రణవి ప్రతిభ కనబర్చారని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గోదాదేవికి ఒడి బియ్యం

హుజూర్‌నగర్‌, జనవరి 11: ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని రామాలయంలో గోదాదేవి అమ్మవారికి ఒడి బియ్యం పోసి పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, నర్సింహాచార్యులు, రంగాచార్యులు, రామకృష్ణమాచార్యులు, వెంకటనర్సింహాచార్యులు, భారతమ్మ, పద్మావతి, కళావతి, శ్రీదేవి, శోభారాణి, దామోదర్‌, పద్మారెడ్డి, పుష్ప భవాని పాల్గొన్నారు.

వైభవంగా దీపోత్సవం

అర్వపల్లి, జనవరి 11: జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో గురువారం దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పల్లకిపై ఊరేగించారు. మహిళలు అధిక సంఖ్యలో పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు పవన్‌కుమార్‌, దాసరి సోమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

108 గంగాళాలతో ప్రసాద నివేదన

మేళ్లచెర్వు, జనవరి 11: ధనుర్మాసం సందర్భంగా మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం 108 గంగాళాలతో కూడారి ప్రసాదాన్ని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. ముందుగా పలువ సేవలు, గోవింద నామాల సంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుదర్శన్‌ ప్రసాద్‌, మోహన్‌కృష్ణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

లింగగిరిలో నేటి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

హుజూర్‌నగర్‌ రూరల్‌, జనవరి 11: మండలంలోని లింగగిరి గ్రామంలో శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు క్రీడల కమిటీ కన్వీనర్‌ ఎండీ నిజాముద్దీన్‌ తెలిపారు. గురువారం లింగగిరి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కబడ్డీ, కోలాటం పోటీల విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.25 వేలు, తృతీయ బహుమతి రూ.20వేలు, చుతుర్థ బహుమతి రూ.15వేలు, రూ.10 వేలు అందజేస్తామన్నారు అదేవిధంగా డిజైన్‌ ముగ్గుకు ఐదు తులాల వెండి ఇస్తున్నామన్నారు. క్విజ్‌, పాసింగ్‌ బాల్‌, క్యారమ్స్‌, చెస్‌, లక్కీ సర్కిల్‌ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి చలమల రాఘవయ్య, ఎండీ హఫీజా తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌ స్కూల్‌ ఉపాధ్యాయులు ఆదర్శనీయం

పెన్‌పహాడ్‌, జనవరి 11: మోడల్‌ స్కూల్‌ ఉపాధ్యాయులు ఆదర్శనీయమని పదోత తరగతి, ఇంటర్మీయట్‌ విద్యార్థులు తెలిపారు. మండలంలోని అనాజీపురం మోడల్‌ స్కూల్‌లో తొమ్మిది, ఇంటర్మీయట్‌ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పది, ఇంటర్మీయట్‌ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి


నాగారం ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్‌

నాగారం, జనవరి 11: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్‌ అన్నారు. గురువారం నాగారం మండల పరిషత్‌ కార్యలయంలో ఎంపీపీ కురం మణివెంకన్న అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు సామేల్‌ను ఎంపీపీ కురం మణి, అధికారులు సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయాన్ని ఆధునిక భవనానికి తరలించాలని ఎంపీడీవో జి.శోభారాణిని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ వి.బ్రహ్మయ్య, ఎంపీవో ధార శ్రీనివాసు, ఏవో గణేష్‌, తోడుసు లింగయ్య, పాశం యాదవరెడ్డి, ఆకుల బుచ్చిబాబు, పాలెపు చంద్రశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

నూతన్‌కల్‌: మండల కేంద్రంతో పాటు లింగంపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సామవేల్‌ పరామర్శించారు. ఆయన వెంట నాగం సుదాకర్‌రెడ్డి ఉన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ టౌన్‌, జనవరి 11: అర్హత ఉన్నవారందరూ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సూర్యనారాయణ కోరారు. కోదాడ రెవెన్యూ డివిజన్‌లోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏఈవోలు, కళాశాల ప్రిన్సిపాల్స్‌కు గురువారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్‌ ఆదేశాల మేరకు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటర్ల జాబితా ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఓటు హక్కు నమోదుకు మండల కార్యాలయాల్లో ఫామ్‌ 18ని సిద్ధంగా ఉంచామని, పట్టభద్రులు ఫిబ్రవరి ఆరో తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు కార్యక్రమంలో తహసీల్దార్‌ సాయి గౌడ్‌, ఆంజనేయులు, హేమమాలి రవికుమార్‌, ఎంఈవో సలీంషరీఫ్‌, ఎస్‌ఎల్‌ఎం టి.రమేష్‌, డీఎల్‌ కోటయ్య పాల్గొన్నారు.

మద్దిరాల, నూతనకల్‌: ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్‌ పట్టభద్రుల ఓటు ఎన్నికల కోసం ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని మద్దిరాల, నూతనకల్‌ తహసీల్దార్లు అమీన్‌సింగ్‌, శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.2020 నవంబరు ఒకటో తేదీ నాటికి డిగ్రీ పూర్తయినవారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చ న్నారు. డిగ్రీ మెమో, ఓటరు ఐడీ కార్డు, ఆధార్‌కార్డు, పాస్‌ ఫొటోతో తహసీల్దార్‌, ఆర్డీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేయాలని సూచించారు.

ఎంపీవోపై చర్యలు తీసుకోవాలి: సర్పంచ్‌ల సంఘం

మునగాల, జనవరి 11: మండల పరిషత్‌ కార్యాలయ మండల పంచాయతీ అధికారి(ఎంపీవో) ఎస్‌భూపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్వర్యంలో కలెక్టర్‌ వెంకట్రావ్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అధ్వర్యంలో చేపట్టిన పనుల బిల్లుల చెక్కులను ఉన్నతాధికారులకు పంపడంతో ఆరు నెలలుగా ఎంపీవో నిర్లక్ష్యం వహిసున్నాడన్నారు. ఇదేమని పశ్నిస్తే తగిన కమీషన్‌ ఇస్తేనే చెక్కులు పంపుతానని, లేనట్లయితే పెండింగ్‌ ఉంటాయాని అంటున్నాడని ఆరోపించారు. ఈ విషయమె జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)కు వినతిపత్రం అందించినా చర్యలు తీసుకోలేదన్నారు. ఎంపీవోపై స్పెషల్‌ విజిలెన్సు అధికారులు విచారణ చేయించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ సంఘం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, చింతకాయల ఉపేందర్‌, కె.వెంకటేశ్వర్లు, జి వెంకట్‌రెడ్డి, జె సోములు, బుచ్చమ్మ, ప్రసాద్‌ పాల్గొన్నారు.

జూనియర్‌ లైన్‌మన్ల బేసిక్‌ వేతనాలు పెంచాలి

హుజూర్‌నగర్‌ రూరల్‌, జనవరి 11: జూనియర్‌ లైన్‌మన్ల(జేఎంల) బేసిక్‌ వేతనాలు పెంచాలని విద్యుత్‌ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.సతీష్‌, జె.తిరుపతయ్య కోరారు. గురువారం పట్టణంలోని ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు యరగాని నాగన్నగౌడ్‌కు జేఎల్‌ఎంలు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వంతో మాట్లాడి పీఆర్సీని వర్తింపజేయాలన్నారు. 2022-23బ్యాచ్‌లో 1553మంది జేఎల్‌ఎంలకు బేసిక్‌ వేతనాల విషయంలో గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని నాగన్న హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోపి, శ్రీనివాసరాజు, రాము, వెంకన్న పాల్గొన్నారు.

నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలి

అర్వపల్లి, జనవరి 11: తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం అర్వపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి వినతిప్రతం అందజేశారు. నియోజకవర్గంలో గత ఏడాది వడగండ్ల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ కాల్వలను, రోడ్లను పూర్తి చేయాలని వినతిప్రతంలో కోరారు. కార్యక్రమంలో నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్‌, వజ్జె శ్రీనివాస్‌, కందాళ శంకర్‌రెడ్డి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

జవహర్‌ నవోదయ ప్రవేశపరీక్ష 20న

భానుపురి, జనవరి 11: ఆరో తరగతిలో ప్రవేశానికి జవహర్‌ నవోదయ ప్రవేశ పరీక్ష ఈనెల 20వ తేదీన ఉంటుందని డీఈవో అశోక్‌ తెలిపారు. జిల్లా లోని నాలుగు నియోజవర్గాల్లో 1564మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నా రని, సూర్యాపేటలో మూడు, కోదాడలో రెండు, హుజూర్‌నగర్‌ రెండు, తుంగతుర్తిలో ఒక పరీక్షా సెంటరును ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు పరీక్ష రాస్తారని తెలిపారు.

● ఈ నెల 12 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రటించినట్లు డీఈవో అశోక్‌ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు సంక్రాంతి సెలవుల్లో సమయ పాలన పాటించి చదువుకోవాలన్నారు.

గుండెపోటుతో తహసీల్దార్‌ కార్యాలయ ఉద్యోగి మృతి


దీపక్‌ (ఫైల్‌ ఫొటో)

హుజూర్‌నగర్‌, జనవరి 11: పట్టణంలోని తహసీల్దార్‌ కార్యాలయంలో ఎలక్షన్‌ డ్యూటీ కంప్యూటర్‌ ఆపరేటర్‌(ఔట్‌సోర్సింగ్‌ ఉద్యోగి) పసుపులేటి దీపక్‌(35) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. నల్లగొండ పట్టణానికి చెందిన దీపక్‌ హుజూర్‌నగర్‌లోని తహసీల్దార్‌ కార్యాలయంలో 15ఏళ్లుగా కంప్యూటర్‌ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. దీపక్‌ మృతి బాధాకరమని తహసీల్దార్‌ నాగార్జునరెడ్డి, ఎన్నికల డీటీలు కమలాకర్‌, శ్రీకాంత్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్‌ సుధారాణి, సుశీల, ఆర్‌ఐలు షరీఫ్‌, పోటు శ్రీనివాస్‌ అన్నారు.

రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలి

మద్దిరాల, తుంగతుర్తి జనవరి 11: రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని ఆ పథకం లబ్దిదారులు కోరారు. ఈ మేరకు గురువారం మద్దిరాలచ తుంగతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోలు సరోజ, భీంసింగ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వం తమకు రెండో విడత కింద రూ.10లక్షల నిధులు మంజూరు చేసిందని, ఆ నిధులు త్వరగా విడదలయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌.రాములు, ఆర్‌.రవి, ఆర్‌. వెంకన్న, లింగయ్య, విజయ్‌, మురళి, నాగరాజు, సైదులు, మల్లేష్‌, చింతకుంట్ల మనోజ్‌, పుల్లూరు పరుశురాములు పాల్గొన్నారు.

తేజ విద్యాలయంలో సోలార్‌ బస్‌ ప్రదర్శన

కోదాడ రూరల్‌, జనవరి 11: మండలంలోని కొమరబండ తేజ విద్యాలయంలో గురువారం సోలార్‌ బస్‌ ప్రదర్శన నిర్వహించారు. ఎనర్జీ స్వరాజ్‌ ఫౌండేషన్‌ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో సంప్రదాయేతర ఇంధన వనరులపై అవగాహన కల్పించడం కోసం ఐఐటీ ఢిల్లీలో పనిచేస్తున్న ఆచార్య చేతన్‌సింగ్‌సోలంకి ఎనర్జీ స్వరాజ్‌ యాత్ర 2020-2030 చేపట్టారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా తేజ విద్యాలయంలో సోలార్‌ బస్‌ను విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో కిషోర్‌రెడ్డి, షేక్‌ ఉస్మాన్‌, విజయ సాగర్‌, ప్రిన్సిపాల్‌ రమాసోమిరెడ్డి పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

గరిడేపల్లి, జనవరి 11: సావిత్రీబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కీతవారిగూడెం హెచ్‌ఎం ముప్పాళ్ల సువర్ణ, ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు కేవీ సత్య నారాయణ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి రోజుౖకీతవారిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఇందిరకు ఉత్తమ ఉపాధ్యాయని అవార్డును మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఇందిరను ఘనంగా సన్మానించారు. ఇందిర మాట్లాడుతూ అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్‌ మున్నీసా చాంద్‌మియా, ఎస్టీయూ మండల అధ్యక్షులు, కార్యదర్శులు సత్తూరి బిక్షం, గొర్రె నాగరాజు, అంజయ్య, హెచ్‌ఎం ఉమ, ఉపాధ్యాయులు సక్రూనాయక్‌, రమేష్‌, వీరస్వామి, సంధ్య, చంద్ర కళ, నాగలక్ష్మి మైథిలి, శైలజ, సుజాత, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం



సూర్యాపేట టౌన్‌: బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని ఆ సంఘం నాయకుడు డాక్టర్‌ పరికి పండ్ల అశోక్‌ కోరారు.జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై బీసీ మ్యానిఫెస్టోను ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ కుల గణన చేయాలని కోరారు.కార్యక్రమంలో మిట్టకోల కోటయ్య, నగేష్‌, రమేష్‌, యాదగిరి పాల్గొన్నారు

● నిరుపేదలకు అన్నదానం చేయడం అభినందనీయమని సుధాకర్‌ పీవీసీ అదినేత మీలా వాస్‌దేవ్‌ అన్నారు. బుడ్డా మంగయ్య జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలోని కొత్త బస్‌స్టేషన్‌ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు కార్యక్రమంలో సంతోష్‌, శ్రీనివాస్‌, సుదామాధురి, రమేష్‌, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

భానుపురి: ఎస్‌ఆర్‌ఎస్‌పీ(శ్రీరాంసాగర్‌ ప్రాజెక్టు)స్టేజ్‌- 2 కాల్వల ద్వారా జిల్లా పరిధిలో ఆయకట్టులోని భూములకు(యాసంగి) ఆరుతడి పంటలకు నీటిని విడుదల చేశామని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూర్యాపేట ఇరిగేషన్‌ సర్కిల్‌ పర్యవేక్షణ అధికారి శివ ధర్మతేజ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామేల్‌ ఈ నెల 8న నీటిని విడుదల చేశారన్నారు.

సూర్యాపేట టౌన్‌: మూత్రపిండ మార్పిడి చేయించుకున్న వారు తమ జీవిత కాలాన్ని కొనసాగించవచ్చునని హైదరాబాద్‌ యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్టు కన్సల్‌టెంట్‌ డాక్టర్‌ శశికుమార్‌ అన్నారు. జిల్లా కేంద్రంలోని మూత్రపిండ మార్పిడి చేయించుకున్న రోగి భద్రారెడ్డితో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సూర్యాపేట సిటీ: గ్రామీణ ఉపాధి హామీ చట్టరక్షణ కోసం ఉద్యమిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహరెడ్డి భవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మట్టిపల్లి సైదులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, కడియం కుమార్‌, ధనుంజయ్‌గౌడ్‌ మాట్లాడారు.

సూర్యాపేట టౌన్‌: కాంగ్రెస్‌ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన సందు(అన్నమయ్య)రాముయాదవ్‌ను నియమించారు. ఈమేరకు రాముయాదవ్‌కు నియామకపత్రాన్ని జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్‌ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌, రాష్ట్ర కాంగ్రెస్‌ నాయకుడు కొప్పుల వేణారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

ఆత్మకూర్‌(ఎస్‌): మాజీ ఎంపీపీ, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత కాకి దయాకర్‌రెడ్డి విగ్రహావిష్కరణను శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్‌ నాయకులు కాకి కృపాకర్‌రెడ్డి, జార్జిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ రాంరెడ్డి దామోదర్‌ రెడ్డి, హాజరువుతారని తెలిపారు.

పెన్‌పహాడ్‌: విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎంఈవో రవి, డీటీఎఫ్‌ రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యుడు దశరథ రామారావు కోరారు. పెన్‌పహాడ్‌ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌ లో డీటీఎఫ్‌ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, జానీషరీఫ్‌, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.పెన్‌పహాడ్‌ డిప్యూటీ తహసీల్దార్‌ గా ధరవాత్‌ లాలు నియామకం

పెన్‌పహాడ్‌: డిప్యూటీ తహసీల్దార్‌గా ధరవాత్‌ లాలు బాధ్యతలు తీసుకున్నారు. సూర్యాపేట ఎన్నికల డీటీగా 10నెలలు లాలు పనిచేశారు. అనంతరం పెన్‌పహాడ్‌కు బదిలీపై వచ్చారు. పెన్‌పహాడ్‌లో డీటీ పద్మ పదోన్నతిపై తహసీల్దార్‌గా నార్కట్‌పల్లికి బదిలీపై వెళ్లారు.

హుజూర్‌నగర్‌: మాదిగల హక్కులు సాధించుకోవాలని ఎమ్మార్పీఎస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపంగు కాటమయ్య, రాష్ట్ర నాయకుడు చింతా బాబుమాదిగ కోరారు. పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్‌ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో చింతా బాబు, లక్ష్మణ్‌, రవి, కస్తాల శ్రావణ్‌, మేళ్ళచెరువు ముక్కంటి, సైదులు, వీరబాబు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌: పట్టణంలో ఇందిరమ్మ విగ్రహానిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని అడ్డరోడ్డులో స్థలాన్ని కాంగ్రెస్‌ పట్టణ కమిటీ అధ్యక్షుబే తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు దక్షిణ మధ్య రైల్వే జోనల్‌ బోర్డు మెంబర్‌ యరగాని నాగన్నగౌడ్‌, టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు పరిశీలించారు. విగ్రహాన్ని ఏఐసీసీ నేత ప్రియాంకగాంధీ ఆవిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు కాంగ్రెస్‌ నాయకులు తెలిపారు.

మఠంపల్లి: మండలంలోని యాతవాకిళ్లలో బీఆర్‌ఎస్‌ గ్రామశాఖ అధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్‌ పోటీలను ఈ నెల 13నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, చుతుర్థ బహుమతి రూ.10వేలతో పాటు జ్ఞాపికలను అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు సెల్‌ నెం. 9347894644, 6302491550 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

●మఠంపల్లి మండలంలోని చెన్నాయిపాలెం యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి 14వరకు మండల స్థాయి అండర్‌-20 కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్వామి, మాంగు, సుమన్‌, శివకృష్ణ తెలిపారు. విజేతలకు ప్రథమ బహు మతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ.7016, తృతీయ బహుమతి రూ.5016లతో పాటు ప్రోత్సహక బహుమతులను అందజేస్తామన్నరు. పూర్తి వివరాలకు సెల్‌ నంబర్‌ 91822,85343 సంప్రదించాలన్నారు.

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో నృసింహుని నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

● మట్టపల్లి క్షేత్రంలో తలనీలాలు సేకరణ, పూల విక్రయ హక్కు కోసం శుక్రవారం బహిరంగా వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌, ఈవో నవీన్‌ తెలిపారు.

గరిడేపల్లి: పోస్టాఫీస్‌లో కల్పిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్‌ కోరారు. మండల కేంద్రంలోని ఉప తపాల కార్యాలయంలో డాక్‌ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌ త్రిపురం సీతారాంరెడ్డి, ఎస్పీఎం డి.చందూలాల్‌, కోటయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి: సమగ్ర సస్య రక్షణతో మిరపలో అధిక ఆదాయం సాధించవచ్చని కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్‌ అన్నారు. మండలంలోని రా ఘవాపురం గ్రామంలో మిరపతోటను మల్లారెడ్డి యూనివర్శిటి విద్యార్థులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. బీయస్సీ విద్యార్థులు గణేష్‌, భువన్‌, నోయల్‌, అక్షిత్‌, ప్రదీప్‌, సుజీత్‌, నితిన్‌, రుఫా స్‌, ఆదిత్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ చదువుతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని రిటైర్డు ఉద్యోగి మంత్రిప్రగడ భరతారావు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ హైస్కూల్‌ విద్యార్థినీ విద్యార్థులు రాసిన 'ఊహలకు రెక్కలొచ్చే' కథల పుస్తకాన్ని డాక్టర్‌ జాస్తి సుబ్బారావుతో కలిసి ఆ పాఠశాలలలో ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నారపరెడ్డి, కృష్ణమూర్తి, జానకిరామ్‌, పాల్గొన్నారు.

కోదాడ రూరల్‌: మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ మల్లెల రాణిబ్రహ్మయ్య కోరారు. ఈ మేరకు జాయింట్‌ కలెక్టర్‌ ప్రియాంక, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

● ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆర్డీవో సూర్యనారాయణ ఆదేశించారు. కోదాడ మండలంలో మొత్తం 13,594దరఖాస్తులు వచ్చాయన్నారు.

కోదాడటౌన్‌: నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర అని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. పట్టణంలోని న్యూ విజన్‌ పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పట్టణ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడారు.

చిలుకూరు: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఉపాధి హామీ కూలీలకు తీరనినష్టం వాటిల్లుతోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రెమిడాల రాజు, సహాయ కార్యదర్శి నర్సయ్య, కామిశెట్టి కోటయ్య పాల్గొన్నారు.

చిలుకూరు: మండల కేంద్రంలో ఈ నెల 19న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే మాజీ ఎమ్మెల్యే దొడ్డా నర్సయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్‌ సమావేశంలో అయన మాట్లాడారు. సమావేశంలో సీనియర్‌ నాయకులు దొడ్డా నారాయణరావు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, రెమిడాల రాజు, చేపూరి కొండలు, దొడ్డా వెంకటయ్య, సాహెబ్‌ అలీ, ఆంజనేయులు, వెంకటయ్య, మల్లయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన్‌కల్‌: యువత క్రీడలలో రాణించాలని నూతన్‌కల్‌ సర్పంచ్‌ తీగల కరుణశ్రీ గిరిదర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన క్రికెట్‌ కిట్‌న మండల కేంద్రంలో క్రీడాకారులకు అందించి మాట్లాడారు.

తుంగతుర్తి: ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని డీటీఎఫ్‌ మండల అధ్యక్షుడు షేక్‌ ఉమర్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మండల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను అయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.యాకయ్య, మధు, ఎస్‌ విజయ్‌కుమార్‌, వీరబాబు, నవీన్‌ప్రసాద్‌ పాల్గొన్నారు.

తిరుమలగిరి రూరల్‌: ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కాంగ్రెస్‌ పార్టీ ఎస్సీ సెల్‌ మండల అధ్యక్షుడు బందెల రవి అన్నారు. గురువారం మండలంలోని తాటిపాముల గ్రామంలో ఆయన మాట్లా డారు. తాటిపాముల గ్రామంలో బిక్కేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నందున బోర్లు ఎండిపోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుకను లారీల్లో అక్రమంగా తరలించి లూటీ చేశారన్నారు. ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ఆయన కోరారు.

అర్వపల్లి, మేళ్లచెర్వు: అయోధ్య రామాలయం అంక్షితలను అర్వపల్లి మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. మేళ్లచెర్వు మండలంలోని కందిబండ గ్రామంలో అయోధ్య అక్షింతల కలశాల శోభాయాత్ర నిర్వహించారు.కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, దాసరి సోమయ్య, కుంభం రాంమూర్తి, మల్లయ్య, నగేష్‌ పాల్గొన్నారు.